
కేటీఆర్‌కు స్వాగతం పలికేందుకు బోనాలతో వస్తున్న మహిళలు


రోడ్‌షోను చూసేందుకు భారీగా తరలి వచ్చిన ప్రజలు



ప్రజలకు అభివాదం తెలుపుతున్న కేటీఆర్, హరిప్రియ

## ఇల్లెందు జనసంద్రం

ఇల్లెందు పట్టణం ఆదివారం జనంద్రాన్ని తలపించింది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇల్లెందులో రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోకు ఇల్లెందు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఇల్లెందు పట్టణం కిక్కిరిసింది. మహిళల బోనాలు, కళాకారుల డప్పులు, కోలాట నృత్యాలతో బొగ్గుట్ట కోలాహలంగా మారింది. రహదారి పొడవున్నా మంత్రి కేటీఆర్‌పై ప్రజలు పూల వర్షం కురిపించారు. ఇల్లెందు పట్టణంలోని మహబూబాబాద్ క్రాస్ రోడ్ నుంచి కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ మీదుగా జగదాంబ సెంటర్ వరకూ రోడ్ షో కొనసాగింది. కాగా, రోడ్ షోకు అశేషంగా వచ్చిన ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు స్థానిక ఎమ్మెల్యే హరిప్రియానాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

**- ఇల్లెందు, నవంబర్ 19**


బందోబస్తును పర్యవేక్షిస్తున్న పోలీసు అధికారులు




కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, బీఆర్‌ఎస్ వర్కింట్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ కవిత, బీఆర్‌ఎస్ అభ్యర్థి హరిప్రియపై పూలు చల్లుతున్న అభిమానులు, మాట్లాడుతున్న ఎంపీ కవిత





ప్రజలకు విక్టరీ గుర్తు చూపెడుతున్న కేటీఆర్, అభ్యర్థి బానోత్ హరిప్రియ, మాట్లాడుతున్న జిల్లా గ్రంథాయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, పట్టణంలో రోడ్‌షో నిర్వహిస్తున్న కేటీఆర్, రోడ్‌షోకు వస్తున్న జనం

## పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ కవిత

ఇల్లెందు పట్టణంలోని సీతారామ థియేటర్ వెనుక బీఆర్‌ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియనాయక్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ బీఆర్‌ఎస్‌లో చేరడంతో వార్ వన్‌సైడ్‌గా మారిందన్నారు. స్థానిక సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించేందుకు క్యాంపు కార్యాలయం వేదికగా మారనుందన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా పార్టీ గెలుపు కోసం కష్టపడుతున్న మడత దంపతులకు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ జానీపాష, నాయకులు దండు సారయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌లో 50 కుటుంబాలు చేరిక**

ఇల్లెందు రూరల్, నవంబర్ 19: గార్ల మండలం బాలాజీపేట తండా సర్పంచ్ రత్నావత్ శంకర్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు ఆదివారం ఇల్లెందులో బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ సమక్షంలో చేరారు. వారికి ఆమె గులాబీ కండువా పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలను వీడి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలోకి చేరిన వారందరూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ


గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరిప్రియ

సర్పంచ్ మంగ్యా, వీరన్న, వెంకటేశ్వర్లు, చిన్న, హరీశ్, పంతుల్యా, రవి, సురేశ్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ జానీపాష, జడ్పీటీసీ ఉమాదేవి, మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్, నాయకులు దండు సారయ్య, రేఖా రవిశంకర్, కోడి రాజేందర్, కోటగిరి రాజు, భరత్, కమల్‌కోర్రి, మామిడి శివ, మునాఫ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**టేకులపల్లిలో ఇంటింటి ప్రచారం**

టేకులపల్లి, నవంబర్ 19: ఇల్లెందు నియోజక వర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ గెలుపు కోసం బీఆర్‌ఎస్ మండల ప్రచార కార్యదర్శి ఇస్లావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో మండలంలో


పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ కవిత

నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదివారం మండలంలోని గంగారం గ్రామ పంచాయతీ సంపత్‌నగర్‌లో ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో అందజేసి కారు గుర్తుపై ఓటువేసి హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

**కేటీఆర్ రోడ్‌షోకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు**

టేకులపల్లి, నవంబర్ 19: ఇల్లెందు బీఆర్‌ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్ ఆధ్వర్యంలో ఇల్లెందులో ఆదివారం జరిగే బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్‌షో, సభకు పార్టీ మండల అధ్యక్ష,కార్యదర్శులు వరప్రసాద్‌గౌడ్, బోడ బాలునాయక్ ఆధ్వర్యంలో టేకులపల్లి నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. టేకులపల్లి నుంచి బైక్ ర్యాలీగా ఇల్లెందుకు చేరుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కంభంపాటి చంద్రశేఖర్ రావు, బానోత్ రామానాయక్, చీమల సత్యనారాయణ, ఇస్లావత్ బాలునాయక్, బానోత్ కిషన్ నాయక్ పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న ట్రాక్టర్- ఒకరు మృతి

టేకులపల్లి, నవంబర్ 19: ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీ కొని ఒకరు మృతి చెందిన ఘటన మండలంలో శనివారం రాత్రి చోటు చేసుకున్నది. టేకులపల్లి ఎస్సై గన్‌రెడ్డి రమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లెందు పట్టణం 14వ నెంబర్ బస్తీకి చెందిన సింగరేణి ఉద్యోగి పాసి నరేశ్‌కుమార్ (33) తన స్నేహితుడు సాయికుమార్‌తో కలిసి ఇల్లెందు నుంచి కొత్తగూడెం వస్తున్నారు. బొమ్మనపల్లి నుంచి ఇల్లెందు వెళ్తున్న ట్రాక్టర్ కొత్తగూడెం ఇల్లెందు ప్రధాన రహదారిపై లాల్‌తండా సమీపాన ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో నరేశ్‌కుమార్,సాయికుమార్‌కు తీవ్రగాయాలయ్యాయి. వారిద్దరిని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతు నరేశ్‌కుమార్ మృతి చెందాడు. మెరుగైన వైద్యం కోసం సాయికుమార్‌ను ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి భరత్ లాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.